క్లుప్తంగా

ఆలయంలో చోరీ



గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టిన హుండీ

జనగామ: పట్టణంలోని గ్రేయిన మార్కెట్ ఏరియా లక్ష్మీనారాయణసహిత అభయాంజనేయ స్వామి ఆలయంలో చోరీ జరిగింది. బుధవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఆలయంలోని హుండీని పగుల గొట్టగా, గురువారం వెలుగు చూసింది. హుండీలో భక్తులు వేసిన కానుకలను లెక్కించక దాదాపు రెండేళ్లు గడిచి పోతుందని, అందులో ఎంత నగదు, ఇతర ఆభరణాలు ఏమైనా ఉన్నాయా అనేది తెలియాల్సి ఉంది. గత కొంత కాలంగా స్తబ్దుగా ఉన్న పట్టణంలో మళ్లీ చోరీలు మొదలు కావడంతో పట్టణ ప్రజలు భయాందోళనలో ఉన్నారు.

మిస్సింగ్ కేసు నమోదు



శ్వేత

చిల్పూరు: ఈనెల 15 నుంచి తన కూతురు దార శ్వేత కనిపించడం లేదని గురువారం తల్లి అరుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ తెలిపారు. వివరాలు.. పల్లగుట్ట గ్రామానికి చెందిన శ్వేత జనగామలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో నర్సుగా విధులు నిర్వహిస్తోంది. రోజు మాదిరిగానే ఈనెల 15వ తేదీన డ్యూటీకి వెళ్తున్నానంటూ ఇంట్లో చెప్పి వెళ్లింది. ఉదయం వెళ్లి రాత్రికి వచ్చే శ్వేత ఇంటికి రాక పోవడంతో తెల్లవారి వస్తుందనుకుంటే నాలుగు రోజులైనా రాలేదు. దీంతో బంధువుల ఇళ్లలో వెతికినా ఫలితం లేక పోవడంతో కుటుంబ సభ్యులు గురువారం ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.

జిల్లాస్థాయి క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపిక



ఎంపికలు నిర్వహిస్తున్న ఎంఈఓ, హెచ్‌ఎం, పీడీలు, పీఈటీలు

పాలకుర్తి టౌన్: జిల్లా స్థాయి క్రీడా పోటీలకు పాలకుర్తికి చెందిన జలగం అభినవ్‌సాయి, లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిని చీటూరి స్వేచ్ఛ ఎంపికైనట్లు ఎంఈఓ పోతుగంటి నర్సయ్య తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశా మైదానంలో విద్యార్థులకు స్పోర్ట్స్ స్కూల్‌లో చేరేందుకు క్రీడల ఎంపిక పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శోభారాణి, ఉపాధ్యాయులు రమేష్, ఫిజికల్‌డైరెక్టర్ మామిండ్ల సోంమల్లు, చిట్యాల యాదగిరి, అందె మంజుల, కుడికాల అశోక్, పీఈటీలు కూటికంటి శ్రీనివాస్, మనోహర్ ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

లింగాలఘణపురం: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 6వ తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సునీత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో ఇటీవల ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులు అందరు జాయిన్ కాకపోవడంతో సీట్లు మిగిలాయని, ప్రవేశ పరీక్ష రాయకుండా ఉన్న విద్యార్థులకు కూడ అవకాశం కల్పిస్తామని చెప్పారు. అంతేకాకుండా ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీలో ప్రవేశానికి కూడ దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

విద్యుదాఘాతంతో మేక మృతి



మృతి చెందిన మేక

పాలకుర్తి: విద్యుదాఘాతంతో మేక మృతి చెందిన ఘటన మండలంలోని గూడూరు గ్రామంలో గురువారం జరిగింది. గ్రామానికి చెందిన నాయని మల్లేశంకు చెందిన మేక రోజుమాదిరిగా మేతకు వెళ్లి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఉన్న విద్యుత్ వైరుకు తగిలి అక్కడికక్కడే మృతి చెంది. మేక విలువ రూ.25 వేలు ఉంటుందని ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరారు.

వనమహోత్సవానికి మొక్కలు సిద్ధం

- నర్సరీల్లో లక్ష 52 వేల మొక్కలు
- జూలై మొదటి వారంలో పంపిణీకి శ్రీకారం
- పర్యావరణంతో పాటు పచ్చదనంగా మారనున్న పల్లెలు



జఫర్‌గఢ్‌లో పంపిణీకి సిద్ధంగా ఉన్న మొక్కలు



రఘునాథ్‌పల్లి నర్సరీలో..

జఫర్‌గఢ్: ఒకవైపు వ్యవసాయ కూలీలకు పని కల్పిస్తూనే మరోవైపు రైతులకు మేలు చేయడంతో పాటు పల్లెలను పచ్చదనంగా మార్చేందుకు మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వనమహోత్సవాన్ని ప్రభుత్వం ప్రతి ఏటా చేపట్టడం జరుగుతోంది. ఈ ఏడాది కూడా వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన మొక్కలు పంపిణీకి సిద్ధమయ్యాయి. వర్షాలతో పాటు ప్రభుత్వ ఆదేశాలు వచ్చిన వెంటనే జూలై మొదటి వారంలో మొక్కలు నాటేందుకు సంబంధిత అధికారులు సమయాత్తమవుతున్నారు. మండలంలోని మొత్తం 21 గ్రామాలకు అన్ని గ్రామాల్లో నర్సరీల ద్వారా వన సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా ఒక్కో గ్రామంలో కనీసం 6 వేల నుంచి 12 వేల వరకు మొత్తంగా లక్ష 52 వేల మొక్కలను పెంచారు. ఇందులో వివిధ రకాలకు చెందిన నీడనిచ్చే మొక్కలతో పాటు పండ్ల మొక్కలను పెంచారు. ఊరురా, ఇంటింటా వీటిని పంపిణీ చేసేందుకు సంబంధిత అధికారులు తగు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పంటల సాగుకు అనుకులంగా లేని భూముల్లో, పొలం గట్లపై మొ క్కల పెంపకాన్ని చేపట్టేందుకు ఒక్కో రైతుకు ఉచి తంగా పంపిణీ చేయనున్నారు. దీంతో పాటు ప్రభుత్వ భూములల్లో, పాఠశాలలు, రోడ్లకు ఇరువైపులా, గుట్టలపై కూడా మొక్కలను నాటనున్నారు. ఇది కూడా ఉపాధి కూలీల ద్వారా మొక్కలు నాటించే కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఇప్పటికే వనసంరక్షణ కేంద్రాల్లో మొక్కలు పంపిణీకి సిద్ధమయ్యాయి.

ప్రతీ గ్రామానికి పంపిణీ చేస్తాం..



నర్సరీల్లో లక్ష 52 వేల మొక్కల పెంపకాన్ని చేపట్టాం. ఇవి పంపిణీకి కూడా సిద్ధమయ్యాయి. ప్రతి గ్రామానికి వీటిని పంపిణీ చేస్తాం. ప్రభుత్వ ఆదేశాలతో పాటు వర్షాలు కురియగానే జూలై మొదటి వారంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది. వీటి వల్ల కూలీలు, రైతులకు మేలు జరగడంతో పాటు పల్లెలు కూడా పచ్చదనంగా మారనున్నాయి. ఎవరైనా రైతులు పండ్ల తోటలు పెట్టేందుకు ముందుకు వస్తే వారికి ఈజీఎస్ ద్వారా మొక్కల పెంపకానికి డబ్బులు ఇవ్వడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలి.

- సుమన్, ఎంపీడీఓ

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- రోడ్డు పనులు ప్రారంభం



శాలపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వేలేరు: స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని పైలట్ గ్రామం శాలపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్ని పరిశీలించి లబ్ధిదారుల సమస్యలు తెలుసుకున్నారు. సాంకేతిక సమస్యలతో కొన్ని ఇళ్లకు బిల్లులు రాలేదని లబ్ధిదారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. బిల్లులు వచ్చేలా చూడాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు.

సబ్‌స్టేషన్ నిర్మాణం త్వరగా పూర్తి చేయండి

పీచర శివారులో రూ.23.76 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 132/33 కేవీ సబ్ స్టేషన్ పనులను సంబంధిత శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించి ఆగస్టు 15 వరకు పనులు పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఇక్కడే మరో 220/132 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి త్వరలోనే మంజూరు తీసుకొస్తానన్నారు. ఆగస్టులో 132/33 కేవీ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం, 220/132 కేవీ సబ్ స్టేషన్‌కు డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కతో శంకుస్థాపన చేయిస్తానన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

పీచరలో రూ.50 లక్షల ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జూలై చివరి నాటికి మల్లన్న గండి నుంచి కన్నారం వరకు పైప్‌లైన్ నిర్మాణ పనులు పూర్తి చేసి గ్రామంలోని ప్రతీ చెరువును గోదావరి జలాలతో నింపుతానన్నారు. గ్రామంలో త్వరలోనే మరో 25 ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ హెచ్.కోమి, ఎంపీడీఓ లక్ష్మీప్రసన్న, విద్యుత్ శాఖ డీఈ సంపత్‌రావు, ఏడీఈ రాజేశ్వర్ రావు, హౌసింగ్ డీఈ సిద్ధార్థ నాయక్, ఏఈ సుష్మ, కుమారస్వామి, పార్టీ మండల అధ్యక్షుడు కత్తి సంపత్, నాయకులు బిల్లా యాదగిరి, మల్లికార్జున్, సద్దాం హుస్సేన్, రాంగోపాల్‌రెడ్డి, సమ్మయ్య, రాజిరెడ్డి, రవీందర్, సంపత్, రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణత అభినందనీయం



సన్మానం పొందిన విద్యార్థులతో అతిథులు, ఉపాధ్యాయులు

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి జెడ్పీఎస్ఎస్‌లో 2024–25 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమని ఎంఈఓ కొమురయ్య అన్నారు. శివునిపల్లి జెడ్పీఎస్ఎస్‌లో పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన అక్షిత, రమ్యశ్రీ, హసీనా, స్పందన, రూప, అక్షయ్, మేఘనకు పాఠశాల పూర్వ విద్యార్థుల కమిటీ ఆధ్వర్యంలో గురువారం సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మెరిట్ విద్యార్థులకు రూ.16వేలు నగదు పురస్కారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల కమిటీ బాధ్యులు నాగబండి వెంకట్రాంనర్సయ్య, యంజాల ప్రభాకర్, పాలకుర్తి సోమశేఖర్, తిరుమల శ్రీనివాస్, ఎండీ.దస్తగిరి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికే 'పల్లెబాట'

- టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి



నల్లకుంట తండాలో పర్యటిస్తున్న ఝాన్సీరెడ్డి

దేవరుప్పుల: నియోజకవర్గంలో నెలకొన్న ప్రజాసమస్యల పరిష్కారం కోసమే పల్లెబాట కార్యక్రమం చేపడుతున్నట్లు టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పేర్కొన్నారు. గురువారం నల్లకుంటతండా, రంబోజీగూడెం, చౌడూరు, కడవెండి, మాధాపురం, దేవునిగుట్ట తండాల్లో చేపట్టిన పల్లెబాటలో ఆమెకు మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి హయాంలో ప్రజాపాలన ద్వారా పైరవీలకు తావివ్వకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, సీనియర్ నాయకుడు సురేష్‌బాబు, డైరీ జిల్లా చైర్మన్ ధర్మారెడ్డి, మండల ఇన్‌చార్జ్ అంథె యాకయ్య, భాస్కర్, రమణాచారీ, శ్రీనివాస్, లీనారెడ్డి, అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు గణేష్, నాగరాజు, సజ్జన్, వెంకన్న, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లో చేర్పించండి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సాంస్కృతిక సారథి కళాకారులు

పాలకుర్తి టౌన్: బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎంఈఓ పోతుగంటి నర్సయ్య కోరారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కలెక్టర్ రిజ్వాన్‌బాషా, డీపీఆర్ఓ పల్లవి ఆదేశాలతో బడిబాటపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పాటలు, పల్లె సుద్దులు రూపంలో పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శోభారాణి, తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షుడు గట్టుల సంజీవ, టీం లీడర్ బానోత్ గణేష్, జనగామ శంకర్, కారుతుల సోమయ్య, కనక రాజు, సంజీవ్ నాయక్, అనపర్తి స్వప్న, రంజాన్, పద్మ చల్ల చామంతి, మమత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటి నంబర్లు కేటాయించాలి



దీక్షలో పాల్గొన్న లబ్ధిదారులతో సీపీఎం నాయకులు

జనగామ రూరల్: పట్టణంలో మూడో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇంటి నంబర్లు కేటాయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొట్ల శేఖర్ అన్నారు. పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం మూడో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ 2012లో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు స్థలాలు ఇచ్చి పట్టాలు అందజేయడం జరిగిందన్నారు. కానీ ఇప్పటి వరకు ఆ స్థలంలో ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు ఇంటి నంబర్లు కేటాయించకపోవడం సరికాదన్నారు. కనీస మౌలిక సౌకర్యాలు లేక కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో అరుణ, తులసి, నాగమణి, పద్మ, రేణుక, రాజమణి, లలిత, అండమ్మ పాల్గొన్నారు.

మెరుగైన ఫలితాల కోసం కృషి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

జఫర్‌గఢ్: మెరుగైన ఫలితాల కోసం విద్యార్థుల టాపర్ల లిస్టుతో కూడిన పోస్టర్లను ప్రతీ తరగతి గదిలో ఏర్పాటు చేయడం జరిగిందని తిడుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సదానందం అన్నారు. గురువారం పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి టాపర్లకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడారు. ఉపాధ్యాయులు నీరజ మనోహర్, స్వామి, శ్రవణ్‌కుమార్, సుధాకర్, రాజు, నరేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు. కాగా, రఘునాథపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు తౌటం వెంకటేశ్వర్లు నూతన గృహ ప్రవేశ కార్యక్రమాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు చికెన్‌తో కూడిన అతిథి భోజనాన్ని ఏర్పాటు చేశారు. హెచ్‌ఎం సదాశివరావు, ఉపాధ్యాయులు పద్మ, శ్రీనివాస్, సరస్వతి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్‌పాస్ చార్జీలను తగ్గించాలి



నిరసన తెలుపుతున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

బచ్చన్నపేట: విద్యార్థులకు పెంచిన ఆర్టీసీ బస్‌పాస్ చార్జీలను తగ్గించాలని ఎస్‌ఎఫ్‌ఐ మండల కార్యదర్శి మురళికృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక బస్‌స్టేషన్ ఆవరణలో నిరసన తెలిపారు. పెంచిన చార్జీలతో విద్యార్థులపై ఆర్థికబారం పడి చదువుకు దూరమయ్యే అవకాశం ఉందని అన్నారు. కార్యక్రమంలో అఖిల్, సతీష్, సంజయ్, రాకేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారమే ధ్యేయం



సదస్సులో తహసీల్దార్ ఆండాళ్

దేవరుప్పుల: గ్రామాల్లో నెలకొన్న అపరిష్కృత భూసమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని తహసీల్దార్ ఆడెపు ఆండాళ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించగా 94 దరఖాస్తులను స్వీకరించారు. నాయబ్ తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంఆర్ఐ రాజు, ఏఎస్ఓ మనోజ్ కుమార్, సిబ్బంది రాజు, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్పోర్ట్స్ డే



క్రీడా దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

జఫర్‌గఢ్: మండలంలోని కూనూర్, తిమ్మంపేట తదితర పాఠశాలల్లో స్పోర్ట్స్ డే కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం మహమ్మద్ పర్వేజ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు రాంమూర్తి, కాసర్ల రమేష్‌బాబు, సాయికుమార్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న ప్రతినిధులు

కొడకండ్ల: ఇటీవల మృతి చెందిన మండలకేంద్రానికి చెందిన చేనేత కార్మికుడు మసురం సోమయ్య కుటుంబసభ్యులకు స్థానిక బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చేనేత వృత్తినే జీవనాధారంగా దుర్భర పరిస్థితుల్లో ఉన్న బాధిత కుటుంబసభ్యులను సొసైటీ ప్రతినిధులు పరామర్శించి రూ. 10 వేల సాయం అందజేశారు. సొసైటీ అధ్యక్షుడు ప్రసన్నకుమార్, అరుణ్‌గోపాల్, సంపత్, అక్బర్, సంధ్యారాణి, సురేష్, రాజు ఉన్నారు.

బీజేపీతోనే దేశంలో అభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న విక్రమ్‌రెడ్డి

రఘునాథపల్లి: బీజేపీ తోనే దేశంలో అభివృద్ధి జరుగుతోందని పార్టీ రాష్ట్ర నాయకుడు విక్రమ్‌రెడ్డి అన్నారు. కుర్చపల్లి గ్రామంలో గురువారం రచ్చబండ కార్యక్రమం శక్తి కేంద్ర ప్రముఖ్ వాసుదేవ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్, కేవీఎస్ రెడ్డి, మండల అధ్యక్షుడు వేణుకుమార్, భిక్షపతి, ప్రభాకర్, ముత్యాలు, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు



జనగామ రూరల్: వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు



రఘునాథపల్లి: నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న క్రాంతి కుమార్



స్టేషన్‌ఘన్‌పూర్: కేక్ కట్ చేస్తున్న మండల అధ్యక్షుడు శిరీష్‌రెడ్డి



బచ్చన్నపేటలో..

సాక్షి నెట్‌వర్క్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా గురువారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి పండ్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రాబోయే తరానికి రాహుల్ గాంధీ దిక్సూచి అని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు. కాగా, రాహుల్ పుట్టినరోజును పురస్కరించుకుని రఘునాథపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్‌ను యూత్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బోసాని క్రాంతికుమార్ అందజేశారు.

విద్యార్థులకు బ్యాగులు, టైలు, బెల్టుల పంపిణీ



తరిగొప్పుల (నర్మెట): విద్యార్థులకు బ్యాగులు, టై, బెల్టులు అందజేస్తున్న ఎంఈఓ ఐలయ్య

తరిగొప్పుల (నర్మెట) : ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని మండల విద్యాధికారి మిడిపల్లి ఐలయ్య అన్నారు. గురువారం మండలంలోని వెల్దండ గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు బ్యాగులు, టై, బెల్టులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు ఎక్కలదేవి వెంకటరమణ, సుధాకర్ సహకారంతో విద్యార్థులకు బ్యాగులు, టై, బెల్టులు అందజేయడం సంతోషరంగా ఉందన్నారు. జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు అంజిరెడ్డి, ఎంపీపీఎస్ హెచ్‌ఎం అరుణ, ఉపాధ్యాయులు స్వప్న, పేరెంట్స్ కమిటీ చైర్మన్ మానస ఉన్నారు.



కొడకండ్ల: విద్యార్థులతో హెచ్‌ఎం శోభ

కొడకండ్లలోని ఎస్సీ కాలనీ పాఠశాలలో..

కొడకండ్ల: మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు హెచ్‌ఎం శోభ టై, బెల్టులు పంపిణీ చేశారు. విద్యార్థులకు తనవంతు చేయూతగా రూ.5 వేల విలువ చేసే టై, బెల్టులు 60 మందికి అందజేశారు. నిరుపేద విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో సకల సదుపాయాలు కల్పిస్తున్నందున విద్యార్థులు సద్వినియోగం చేసుకొంటూ ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యనభ్యసించాలని హెచ్‌ఎం కోరారు. ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సైదమ్మ పాల్గొన్నారు.


పొదుపుతో బహుళ ప్రయోజనాలు



కిడ్డీ బ్యాంకు అందుకున్న విద్యార్థులతో కల్యాణి దంపతులు

దేవరుప్పుల: జీవితంలో డబ్బుతోపాటు ప్రకృతి సంపదపై పొదుపు విధానం వల్ల బహుళ ప్రయోజనాలు కలుగుతాయని హెచ్‌ఎం రాజేంద్రకుమార్ సూచించారు. గురువారం కామారెడ్డి గూడెం హైస్కూల్ గణిత ఉపాధ్యాయురాలు నిహారిక స్నేహితురాలు కల్యాణి దంపతుల కుమార్తె లక్ష్మీచంద్రలేఖ జన్మదినాన్ని విద్యార్థుల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సామూహిక భోజనంతోపాటు కిడ్డీ బ్యాంకు, కాఫీ కప్స్, బిస్కెట్స్ చాక్లెట్స్ మిఠాయిలు పంపిణీ చేశారు.

'పథకాల అమలు ఏకకాలంలో సాధ్యం కాదు'



మాట్లాడుతున్న నర్సింహారెడ్డి

తరిగొప్పుల(నర్మెట): ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏకకాలంలో అమలుచేయడం ఏ ప్రభుత్వానికి సాధ్యంకాదని చిత్త శుద్ధి ఉంటే ఆనాటి పదేళ్లపాటు అధికారంలో ఉండి బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఏ ఒక్కరికి ఇళ్లు ఎందుకు ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, అర్హులైన ప్రతీ ఒక్కరికి విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి వలబోజు శ్రీనివాస్, మహిళా మండల అధ్యక్షురాలు దేవులపల్లి భాగ్యలక్ష్మి, చెవుల పరశురాములు, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.